
పారాహుషార్...
శేఖర్ కార్టూన్లు

# పారాహుషార్

శేఖర్ కార్టూన్లు

**చేతన**

**హైదరాబాద్**




PARAHUSHAAR
SHEKAR CARTOONS

November/2003

Price:50

Design:ChandraKALA

CHETANA
1-4-113
Bholakpur
Kavadiguda
Secunderabad-80
Ph:27532811,Cell:98493 78031

for Copies:Prajasakthi,Disha
Vishalandhra

( పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
వారి ఆర్థిక సహకారంతో ముద్రితం)





# శేఖ'రేఖ'లు

పత్రికలలో ఏ అంశాలకు ఏ తరగతి పాఠకులు ఎక్కువ మంది వుంటారనే దానిపై రకరకాల అంచనాలున్నాయి. కార్టూనుల విషయంలో అలాంటి తేడాలేమీ లేవు. అన్ని తరగతుల వారూ తప్పని సరిగా చూసేది కార్టూన్ అని, అసలు పత్రిక చదవని వారు కూడా వాటిని చూస్తుంటారని తేలింది. తక్కువ స్థలంలోనే సూటిగా సునిశితంగా భావం వ్యక్తం చేయడానికి, అవలక్షణాలను తూర్పార పట్టడానికి కార్టూన్ అమోఘమైన ఆయుధం. కార్టూన్ లేని పత్రిక ఉప్పులేని పప్పు లాంటిదని చప్పరించడం తప్పనిసరిగా జరుగుతుంటుంది.

80 వ దశకం తర్వాత తెలుగు పత్రికలలో కార్టూన్ ప్రాధాన్యత బాగా పెరిగింది. ఏదైనా ఘటన జరిగినా, విడ్డూరమైన వ్యాఖ్యలు వెలువడినా దీనిపై రేపు ఏమి కార్టూన్ వస్తుందో చూడాలని పాఠకులు ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేకించి గత పదేళ్లలో మతోన్మాదం, ప్రపంచీకరణ, అవధులు దాటిన అవినీతి నేపథ్యంలో కార్టూనిస్టులకు బాగా పని పెరిగింది. రేఖలలో తీర్చిదిద్దే విడ్డూరాల కంటే వాస్తవ జీవితంలో వైపరీత్యాలు ఎక్కువగా వుండటమే ఇందుకు కారణం.అయినా మన వ్యంగ్య చిత్రకారులు జన రంజకంగా కార్టూనులు అందించగలుగుతున్నారంటే అది వారి ప్రతిభకు అద్దం పడుతుంది. అవగాహనను వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవడానికి వారు పడుతున్న శ్రమ, చూపుతున్న శ్రద్ధాసక్తులు అభినందనీయమైనవి.

ఇటీవల కాలంలో తెలుగు పత్రికల పాఠకులకు బాగా పరిచితమైన మంచి కార్టూనిస్టులలో శేఖర్ ఒకరు. కేవలం కార్టూన్ ప్రక్రియ పట్ల ప్రేమతో ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పత్రికారంగంలోకి ప్రవేశించారు. ప్రథమంగా ప్రజాశక్తిలో తన కార్టూనులు ప్రారంభించడం ఆయనకు లౌకిక ప్రజాతంత్ర దృక్పథం ఏర్పడ్డానికి వీలు కలిగించింది. ఆ తొలిదశ నుంచి కూడా శేఖర్‌తో నాకు వ్యక్తిగత సాన్నిహిత్యం వుంది. కంబాలపల్లి చంద్రశేఖర్ 'కంభా' అనే ఇంటిపేరుతో కార్టూనులు వేస్తానంటే వద్దంటూ శేఖర్ అనే పేరు తేలిగ్గా వుంటుందని సూచించి ఖాయం చేసింది కూడా నేనే.

ప్రజాశక్తిలో ఆయన లెక్కకు మిక్కుటంగా కార్టూనులు వేశాడు. అవసరాన్ని బట్టి శ్రమ అనుకోకుండా పని చేసే లక్షణం ఆయనకుంది గనక మొక్కుబడి పద్ధతిలో కాక ఎన్ని బొమ్మలైనా వేయడానికి సిద్ధమయ్యేవారు. ఉద్యమాలకు ఉత్తేజమిచ్చే చిత్రాలు గీసిచ్చేవారు. ముఖ్యంగా జంట ప్రమాదాలైన ప్రపంచీకరణ, మతోన్మాదం రెంటిపైనా ఎక్కువగానూ పదునుగా కార్టూనులు గీసిన వారిలో ఆయనొకరని నిస్సందేహంగా చెప్పొచ్చు. గీసిపారేయడం కాక ముందుగా సిద్ధం చేసుకోవడం, నాలుగు కోణాల నుంచి ఆలోచించడం శేఖర్



నిలదొక్కుకోవడానికి బాగా సహాయపడ్డాయి. ఇంకా మెరుగుపరుచుకోవలసిన అవసరాన్ని ఎవరైనా ఎత్తి చూపితే స్పోర్టివ్‌గా తీసుకుంటాడే తప్ప నొచ్చుకోని మనస్తత్వం తనది. కార్టూనులకు తోడు తనకున్న లేఅవుట్ నైపుణ్యం విద్యుదుద్యమంలో ఒక వరవడిని సృష్టించిన ఫోటోఆల్బం 'హైటెక్ రాక్షసం' రూపకల్పనలో కన్పిస్తుంది, వివిధ కారణాల వల్ల, ఇతర పనుల ఒత్తిడి వల్ల ఇటీవల కాలంలో మేము కలసిపని చేయడం తగ్గినా కలసినప్పడల్లా ఈ విషయాలు గుర్తు చేసుకోవడం శేఖర్ స్నేహశీలతను తెల్పుతుంది. నిజం చెప్పాలంటే తెలుగునాట ప్రముఖులైన పాత్రికేయులలో వామపక్ష అనుబంధం ఎంతోకొంత లేనివారు చాలా అరుదు.

ఆ విషయాలలా వుంచి వర్తమాన సంపుటానికి వస్తే ప్రజాశక్తి, ఆంధ్రప్రభలలో వేసిన కార్టూనుల్లో ఎంపిక చేసినవి ఆయన ఇందులో పొందుపరచారు. కాలంతో ముడిపడిన కార్టూనులు గనక సహజంగానే ఇటీవలివి ఎక్కువ, గతంలోవి తక్కువ వుంటాయి. మొత్తంపైన ఇవి ఆయన నిశితపరిశీలనను, వ్యంగ్య దృష్టిని బాగా రుజువుచేస్తాయి. గ్లోబల్‌మీల్ అంటూ కంప్యూటర్లు మాత్రమే వడ్డించడం,దేశపటాన్ని మతోన్మాదమనే పాము చుట్టుముట్టినట్టు వేయడం, దేశాన్ని అమెరికా టోపీలో ఇరికించడం, అమెరికా పాలు పోసి పెంచిన టెర్రరిజం సర్పం దాన్నే మింగేయడం, దత్తత కుంభకోణంలో బిడ్డ అమ్మ అమ్మ అని గాక అమ్మకండి అని ఏడవడం, కరెంటు ఛార్జీల తాకిడికి రైతు విద్యుత్ స్తంభాన్ని శిలువలా మోయడం వగైరాలన్ని ఆయన దృష్టికోణాన్ని వెల్లడిస్తాయి. ఈ కార్టూనులు దాదాపుగా నేటి ప్రపంచంలోని అన్ని అంశాలనూ స్పృశిస్తున్నాయి.

రాజకీయాంశాలకు బాగా చురుకుమనే నవ్వుల తునకలు అందించడంలో కూడా శేఖర్ దిట్ట. మీరు మంత్రిగా వున్నప్పడు జైళ్లను అభివృద్ధి చేద్దామంటే ఒప్పకోకపోతిరి అని సహాయకుడు కారాగారంలో మంత్రితో అనడం, కుంభకోణాల మాజీ ప్రధానితో కోర్టుకు రావడానికి సహాయకులు సిగ్గుపడడం వంటివి చాలా వున్నాయి. ఎన్నికల ప్రణాళిక విడుదలకు పేపర్లవాళ్లను పిలవమంటే పాతపేపర్లవాళ్లని పిలిచావేమిటని కోప్పడ్డంలోనూ హాస్యం పండింది. నిమ్మరసం దొరకలేదు కనుక ఇంకో రెండు రోజులు నిరాహారదీక్ష కొనసాగించమనడం కూడా ఇలాటి కొంటె కార్టూనే. తను వేసిన క్యారికేచర్లను కూడా ఎంతో ఇష్టంగా ఆయన జతచేశారు. పక్కన ఫిల్లర్లలా వేసిన చిన్ని గీతలలోనూ అర్థవంతమైనవి వున్నాయి. ఇవి పుస్తకం ఆకర్షణను మరింత పెంచాయి.

ఔత్సాహిక కార్టూనిస్టులు, చిత్రకారులు, పాత్రికేయులు, సామాన్య పాఠకులు కూడా ఈ సంకలనాన్ని ఆదరిస్తారని విశ్వసిస్తున్నాను. శేఖర్ భవిష్యత్తులో మరింత జయప్రదంగా పురోగమించడానికి ఇదో ప్రాతిపదిక కావాలని ఆశిస్తున్నాను.

**-తెలకపల్లి రవి**





# చంద్రశేఖరుని రేఖా 'చంద్రహాసా' లు !

శ్రీనాథుడు "కాశీ ఖండం" లో విశ్వనాథుడి (శివుడి) సామాజిక లక్ష్యాన్ని అభివర్ణిస్తూ "వృషము బాణంబు, లక్ష్యంబు వృజినరాశి - విశ్వ నాథుండు ధన్వి" అన్నాడు. అంటే,"ధర్మం" అనే బాణంతో, పాపాలను, పాపుల్ని ఛేదించే విలుకాడు విశ్వనాథుడన్నాడు ! రాజులకు 'రాస క్రీడ', హాస్య, వ్యంగ్యార్థాలతో కవులకు 'ప్రాస క్రీడ' ఎలాగో సాంఘిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో నేరగాళ్లనూ, బేరగాళ్లనూ 'కుంచె'తో బేరీజు వేసి, వారి వారి వ్యక్తిత్వాలనూ, వొడ్డు పొడుగుల వైలక్ష్యాన్ని బట్టి వ్యంగ్య చిత్రకారుడు (కార్టూనిస్టు) వెలార్చే రేఖా విన్యాసమే "రేఖా రస క్రీడ" గా పేర్కోవచ్చు. కారికేచర్, పోర్ట్రైచర్ కళ (Portraiture) కార్టూనిస్టు చేతికి అందివచ్చిన చంద్రహాసాలు (కుంచే కత్తి అయిన వేళ) ! వ్యంగ్య చిత్రకారుడు ఈ రెండు రకాల 'ఆయుధాల'తో కళా విన్యాసం చేస్తూ, పాఠకుల్ని, ప్రేక్షకుల్ని కవ్విస్తూ, నవ్విస్తూ,ఏడిపిస్తూ,బయటికి నలుగురితోపాటు నవ్వలేక నవ్విస్తూ, మనస్సులో మాత్రం బాధను, ఆగ్రహాన్ని మిగుల్చుతూ తన 'కుంచె' ను నడిపించుకుంటూపోతాడు. లోకవృత్తానికి కర్మసాక్షులు రాజకీయవేత్తలూ, రచయితలూ, కవులు మాత్రమే కాదు, వ్యంగ్య చిత్రకారులు కూడా. వ్యంగ్య చిత్ర భావనకు ముఖ్యంగా మనిషి కారికేచర్, పోర్ట్రైచర్ భావన పుట్టి పెరిగింది పాశ్చాత్య ప్రపంచంలోనే అయినా అతి త్వరలో అది ప్రపంచవ్యాపితం అయింది. క్లియోపాత్రా ముక్కు, చార్లెస్ డిగోల్ ముక్కూ, గాంధీజీ దొప్పచెవులూ కార్టూనిస్టుల విలక్షణ రేఖా విన్యాసాలకు ఉపాధేయాలయ్యాయి. పాశ్చాత్య ప్రపంచంలో 'కేరికేచర్' కళకు లియోనార్ ద విన్సీ ఆద్యుడు కాగా, "పోర్ట్రైచర్" కు మూలవిరాట్టు దావియర్ అంటారు ! లియోనార్ ద విన్సీ 'కారికేచర్' ను ఆదర్శనీయమైన వక్రీకరణగా (ideal type of deformity) భావించాడు. క్రైస్తవంలో వచ్చిన ఎన్నెన్నో మార్పులకు, కాథలిక్, ప్రొటెస్టాంట్ వర్గాల కుమ్ములాటలకు, పాలనా వ్యవహారాల్లో చర్చి మతాధిపతుల జోక్యానికి ఆయా కాలాల్లో వ్యంగ్య చిత్రకారులు స్పందించి రేఖా రసాన్ని చిప్పిల్లచేశారు!అమెరికా అంతర్యుద్ధ దశలకు, వలసల సమైక్యతా సమరాలకూ కార్టూన్స్ ద్వారా పాఠకులకు 'ఉప్పు' అందించిన వాడు సుప్రసిద్ధుడైన బెంజమన్ ఫ్రాంక్లిన్.మన భారత దేశంలో ప్రసిద్ధ ఆధునిక కార్టూనిస్టులలో ఒకరైన ఆర్.కె.లక్ష్మణ్ చిత్రాలలో సమకాలీన పరిణామాలకు సాక్షీభూతుడిగా నిలిచిన 'సామాన్య మానవుడు' లాగానే అమెరికా అంతర్యుద్ధ దశల్లో తొలి కార్టూనిస్టు అయిన ఫ్రాంక్లిన్ కుంచె పట్టుకు ఆధారంగా ప్రతీ చిత్రంలోనూ ఒక "పాము" (snake) కర్మసాక్షిగా ఉండేదట ! అదెప్పుడూ "నా జోలికి రాకు" అన్న మకుటానికి ప్రతీకగా నిలిచేదట!

రాజకీయ కార్టూన్లకు "హార్పర్స్" వీక్లీ ప్రసిద్ధి. జోసఫ్ కెప్లర్ (అమెరికన్) సారథ్యం వహించిన "పక్" కార్టూన్ మాగజైన్ ఉద్దండులైన సమకాలీన రాజకీయవేత్తలను ఆటపట్టిస్తూ రోజూ కార్టూన్‌లు వేస్తూండేది.
సుప్రసిద్ధ బ్రిటిష్ పార్లమెంట్ సభ్యుడిగా, ప్రసిద్ధ వ్యంగ్య చిత్రకారుడుగాపని చేసిన




ఎ.పి.హెర్బర్డ్ ఒకసారి "జైల్లో కార్టూనిస్టు (A cartoonist in the Dock) అన్న ఒక వ్యంగ్య నాటిక రాశాడు. కార్టూన్ చిత్రాల్లో తమ ముఖాలూ, భావాలూ చూచుకుని కంపరం చెందే (ఏమీ చేయలేక) కొందరు రాజకీయవేత్తలకు, కొందరు వృత్తిదారులకూ హెర్బర్డ్ వ్యంగ్య రచన "పుండుకు కారం" రాసినట్టే వుంటుంది. హెర్బర్డ్ రచనలో ప్రధాన పాత్రలు - "ప్రసిద్ధ కార్టూనిస్టు ఓల్డ్‌బైలీ", "ప్రాసిక్యూషన్ న్యాయవాది ఎథ్‌లెరెడ్", "న్యాయమూర్తి జస్టిస్ ఊల్". ఇంతకీ కార్టూనిస్టు బైలీ చేసిన నేరమేమిటి? కొందరు బ్రిటిష్ రాజకీయవేత్తలలో కొందరిని చింపాంజీలుగా, ఇంకొందరిని ఎద్దు మొద్దు రాచ్చిప్పలుగా, మరికొందరిని అల్లరి చిల్లరి బొద్దింకలుగా చిత్రిస్తూ కార్టూన్లు వేశాడుట; వీరిలోని ''మంచి గుణాలు'' చూపించేది పోయి, చెడు గుణాల్ని బయటపెట్టాడట; అందుకోసం బైలీని జైలుపాల్జేశారుట ! న్యాయమూర్తి ప్రశ్నలకు సమాధానమిస్తూ న్యాయవాది ఎథెల్‌రెడ్, వాదన మధ్యలో అసలు రహస్యాన్ని కాస్తా బయటపెడతాడు: "మనిషి ఒకసారి రాజకీయవేత్తగా-రాజనీతిజ్ఞుడుగా నమోదయితే చాలు-ఆ పదవి నుంచి అతగాడ్ని ఎవరూ పీకలేరు.మనం ఎంత గింజుకున్నా మన ప్రయత్నాలుగానీ, లేదా తన తప్పిదాలుగానీ రాజకీయవేత్తను పదవి నుంచి తొలగించలేవు ! అదే, మనం-అంటే నీవూ, నేనూ సాధారణ జీవితాలు గడుపుతున్న మనం, తప్పలు చేసినట్లయితే మన వ్యాపారాలూ దెబ్బతింటాయి, లేదా మన ఉద్యోగాలూ ఊడిపోతాయి!కాని రాజకీయవేత్త-పాలకుడున్నాడే అతనెన్నయినా తప్పలు చేయొచ్చు, కొన్ని సందర్భాల్లో చేసిన తప్పలే మళ్ళీ మళ్ళీ ఒకసారి కాదు ఇరవై సంవత్సరాల పాటు చేస్తూండవచ్చుగాక-

అయినా అతడు తన పదవిని కాపాడుకుంటూనే ఉంటాడు, మన అభిమానాన్ని చూరగొంటూనే ఉంటాడు ! అలాంటప్పడు ఈ బాపతును మనం శాశ్వతంగా భరించాల్సి వస్తే, అలాంటి వారి నిజ స్వభావాలు తెలియనట్లుగా అమాయకత్వం నటించడం మేలని మీరు భావించవచ్చు"అన్నాడు ! అంతేగాదు, ఎథెల్‌రెడ్ తన వాదనా వ్యంగ్యాన్ని కొనసాగిస్తూ యింకా యిలా అంటాడు: "నిందితుడైన కార్టూనిస్టు బైలీ ఇన్నేళ్ళుగా శిక్ష లేకుండా తప్పించుకుంటున్నాడు ! ఈ కార్టూనిస్టు ఖైదీ మన పాలకుల (రాజకీయవేత్తల) పరువులు తీసేస్తున్నాడు. కాని చట్టం ఏం చెబుతోంది? మరొక వ్యక్తి పరువుకు ఏ వ్యక్తీ తప్పదారిలో వెళ్ళి భంగం కలిగించరాదన్నది చట్ట నిబంధన. ఒప్పకుందాం. అయితే తన పరువు భంగపడిందని భావించిన వ్యక్తికి అసలు పరువే లేనప్పడు కార్టూనిస్టు అందుకు శిక్షార్హుడు కాడని కూడా చట్టం చెబుతోంది కదా ! కాబట్టిన్యాయమూర్తి ఇక్కడ తేల్చవలసిన సమస్య-కోల్పోవడానికి రాజకీయులకు అసలు పరువంటూ ఒకటి ఉందా? పోనీ కార్టూనిస్టు ఖైదీ వ్యంగ్య చిత్రం గీయడానికి ముందైన ఈ రాజకీయవేత్తలకు పరువు అంటూ ఒకటి ఉండేదా?" అని ! వాదన అంతా విన్న జస్టిస్ ఊల్‌చివరికి తేల్చి చెప్పిందేమిటి?

"ఈ రోజుల్లో ఎవరూ పట్టించుకోకుండా మనిషి గడిపే కంటే, అవమానం పాలుకావడం ద్వారా, పరువు కోల్పోవడం ద్వారానైనాసరే ఉనికిని కాపాడుకోవడం మంచిది కాదా?" అని జస్టిస్ ఎదురు అంటించాల్సి వచ్చింది.("In these days it was better to be insulted than lgnored")!! ఇలాంటి వ్యంగ్యాన్నే యుద్ధకాలపు దిట్ట అయిన విన్‌స్టన్ చర్చిల్ కూడా ఒక సందర్భంలో ప్రేలాడు : "దూషణ భూషణలకు వెరవకండి, మనం ఎప్పడూ వార్తల్లో ఉండాలి"("abused or otherwise we should be in circulation)! జీవరాశిలోని సర్వ జీవులతో ముఖ్యంగా జంతుకోటితో మానవుడి చేష్టల్ని పోల్చుతూ



వ్యంగ్య చిత్రాలు వేయడాన్ని "యాంత్రపో మార్ఫిజం" అంటారు. ఈ కళను మన దేశంలో జయప్రదంగా నిర్వహించి కొందరి ఆగ్రహానికి గురైన వారిలో ప్రసిద్ధ కార్టూనిస్టు శంకర్ పిళ్ళై ఒకరు.("మార్చ్ ఆఫ్ టైమ్స్") ఆయనే కాదు, ఈ కళలో ఆరితేరిన వారిలో అబూ, సుధీర్‌ధార్, ఆర్.కె.లక్ష్మణ్, మోహన్, సురేంద్ర, శేఖర్, శ్రీధర్ లాంటి వారున్నారు; కార్టూన్స్ లక్షణ, లక్ష్యాలను నిర్వచించి, వ్యంగ్య చిత్ర కళను, కుంచె విలాసాలను సమున్నత శిఖరాలకు చేర్చుతున్న వారే వీరందరూ. భారత దేశంలో హాస్య కళకు, వ్యంగ్య చిత్రాలకు యింకా రావలసినంత ప్రాచుర్యం ఎందుకు రాలేదని ప్రశ్నించుకున్న అబూ అబ్రహామ్ అందుకు ఒక కారణం తెలిపాడు : 'ఇండియాలో జీవన విధానం సంప్రదాయబద్ధమై ఉన్నందువల్ల, అది కులవ్యవస్థతో, అయినదానికీ, కానిదానికీ యజమాని బానిస సంబంధాల వ్యవస్థతో ముడిపడి ఉన్నందునా, పెద్దలకు అవసరమైన దానికన్నా మించి అతి గౌరవాలు ప్రదర్శించవలసి రావడం వల్ల, కొడుకులు, కూతుళ్ళు, తల్లిదండ్రులతో 'జోక్స్' వేసుకోవడం కూడా ఒక పాపంగా, తప్పగా పరిగణిస్తూ రావడం వల్ల (ఈ పద్ధతి ఇప్పడు సడలుతోందనుకోండి) ఇంతకాలంగా హాస్యానికి, వ్యంగ్యానికి మనవాళ్ళు దూరులయ్యార"ని అబూ ఆవేదన. అబూ "ఎరైవల్స్ అండ్ డిపార్చర్స్" (అయారామ్‌లు, గయారామ్‌లు), లక్ష్మణ్ "యూ-సెడిట్" సుధీర్ దార్ "బెస్ట్ ఆఫ్ సుధీర్ దార్"-ఎన్నటికీ మరవరాని, మరవలేని రస రేఖలు, రేఖా రస క్రీడలూ !

అలాగే మాతృ భాషా పత్రికల్లో పనిచేసే పెక్కుమంది కార్టూనిస్టులు కూడా ఈ ఉద్దండులకు తీసిపోరు. అయితే ఆంగ్ల భాషా పత్రికలలో పనిచేస్తున్న కార్టూనిస్టులకున్న ప్రాచుర్యం వీరికి లేకపోవడానికీ, జాతీయ స్థాయిలో రావలసిన గుర్తింపు రాకపోవడానికి కారణం-"బంగారపు పళ్ళెరానికి కూడా గోడ చేర్పు" కావాలన్నట్టుగా వీరికి తగిన ప్రచారం లేకపోవడమే కారణం. ఈ లోపాన్ని గురించి సుధీర్ దార్ రాస్తూ "ప్రాంతీయ భాషా పత్రికల్లో రాజకీయ వ్యంగ్య చిత్రాలు వేస్తున్న కార్టూనిస్టులు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల కార్టూనిస్టులు అనునిత్యమూ మంచి హాస్యాన్నీ, వ్యంగ్యాన్నీ అందిస్తున్నారు ! భాషాపరమైన ఈ అంతరాయం వల్ల వారిని గురించి, వారి చిత్రాల గురించీ బయటి వారికి తెలియవలసినంతగా తెలియడం లేదు. మన కార్టూనిస్టుల గురించి కన్నా అమెరికన్ కార్టూనిస్టుల గురించే మనకెక్కువ తెలియడం మరీ దురదృష్టం" అన్నాడు !

మాతృ భాషా పత్రికల్లో నేడు రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిణామాల పైన చైతన్యవంతమైన కార్టూన్లు అందిస్తున్న తెలుగు ప్రముఖులలో ఒకరు "శేఖర్" సంతకంతో వేస్తున్న చంద్రశేఖర్ ("ఆంధ్రప్రభ" డైలీ). నిఖిల్ చక్రవర్తి ఒక సందర్భంలో పేర్కొన్నట్టుగా కార్టూన్స్ రోజువారీ టానిక్‌గానూ, మత్తుమందుగానూ పాఠకులకు అందివస్తాయి. ఈ కళలో శేఖర్ చేయితిరిగిన వాడు. జాతీయ, రాష్ట్రీయ, అంతర్జాతీయ పరిణామాలన్నింటిపైన దశాబ్దం పైగా తన కార్టూన్స్ ద్వారా శేఖర్ చూపిన స్పందన, కల్గించిన చైతన్యం మరవరానిది. రెగ్యులర్ కార్టూన్స్, పాకెట్ కార్టూన్లు రెండింటిలోనూ హాస్యంతో పాటు, విద్యా గంధం, చైతన్య స్ఫూర్తీ, ఆలోచనా శక్తీ శేఖర్‌కు కీర్తి తెచ్చి పెట్టాయి; అవి సందేహాత్మకాలు కావు, సందేశాత్మ కాలు. అవి "కుంచె" విన్యాసాల ప్రదర్శన కోసం గీసిన గీతలు కావు, తన 'కుంచె' తో కంచలను, ముళ్ళ కంచలనూ ఛేదించుకు వస్తున్న కళాకారుని వస్తుదీపికలు, చేతనా దీపకళికలూ! తినుబండారాలు కళ్ళ ముందు పెట్టి తినమని అడగడం తగదు. కళాఖండాలను ముంగిట పెట్టుకుని చిత్ర కళా దర్శనం చేయమని చెప్పడం ముంజేతి కంకణానికి అద్దం చూపడమే అవుతుంది

-proceed,open the pages, Art moves forward,while, the artist receeds into the background!

**-ఎబికె**






**శేఖర్**
**కార్టూనిస్టు**
**పొలిటికల్ క్లాస్**
**ఆంధ్రప్రభ హైస్కూల్**
**హైదరాబాద్.**

## పారాహుషార్...

*సైన్సు గ్రాడ్యుయేట్‌నైన నేను ఎంతో ఇష్టంతో ఎం.ఏ.తెలుగు సాహిత్యం కోర్సు పూర్తిచేసి, 89' లో మరెంతో ఇష్టమైన కార్టూన్ కోర్సులో చేరాను. భయం భయంగా ఆందోళనగానే ఉన్నా, ఇప్పటికి ఓ పరీక్ష పూర్తి చేశానంటున్నారు ముందు మాటల రూపంలో ప్రోగ్రెస్ రిపోర్టు ఇచ్చిన మా మాస్టార్లు. ఇంకా చాలా చదువుకోవాలి. చదువుకోగలనని నమ్మకమూ ఉంది.చదివిస్తే ఏదన్నా ఉద్యోగం చూసుకొని సుఖంగా బతుకుతాడని ఆశించిన సామాన్యులైన నా తల్లిదండ్రుల మినిమం కోరికను తీర్చలేక పోయాను. అందుకు అప్పడప్పడు బాధపడుతున్నా అంతకన్నా మంచి ఉద్యోగమే చేస్తున్నావులే అని నా కార్టూన్లలోని అతి సామాన్య మానవుడు ఊరడిస్తుంటాడు.*

*సమస్యలను వంటికి చుట్టుకున్న నాకు సమాజం అంటే ఏమిటో, సమసమాజం అంటే ఏమిటో తెలియజెప్పింది నేను ఓనమాలు దిద్దిన ప్రజాశక్తి స్కూలు. కళాకారుడుగా నేనెటు ఉండాలో అక్కడే నిర్ణయించుకున్నాను. సోవియట్ పతనం, సంస్కరణల ఆరంభం, రెచ్చిపోతున్న మతోన్మాదం, అవినీతి, క్షుద్ర రాజకీయాలు, హిపోక్రసీ, వివక్ష, అసమానతలు...ఇలా ఎన్నో సమస్యలు నా కార్టూన్లకు వస్తువులయ్యాయి. ఎలాంటి సమస్యనైనా తేలికగా వివరించి, ప్రశ్నించగలిగే కళారూపమైన కార్టూన్ రంగాన్ని ఎంచుకున్నందుకు ఇప్పడు చాలా గర్విస్తున్నాను. కేవలం నవ్వించి వదిలేయడం కంటె ఆలోచింప చేయడం ఎంతో ముఖ్యమని నమ్ముతాను. శ్రీ ఆర్కే లక్ష్మణ్ నుంచి శ్రీ బాపు గారి వరకు ఎందరో గురువులు. అందరినుంచి అంతో ఇంతో నేర్చుకుంటూ, కాసింత అనుకరిస్తూ వేసుకుంటూ వచ్చిన కార్టూన్‌లలో , అందుబాటులో ఉన్న కొన్నిటిలో కొన్ని మీ ముందుంచుతున్నాను. (వరిజినల్స్ దాచుకునే అలవాటు లేక పోవడం మూలాన పేపర్ కటింగ్‌లనే స్కాన్ చేయాల్సివచ్చింది.) ప్రజాశక్తి,ఆంధ్రప్రభ దినపత్రికలలో వచ్చిన వీటిని ప్రచురించిన ఆయా సంపాదకులకు ఈ సందర్భంగా నా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.*

సమకాలీన సమాజానికి ఓ కావలిదారుడైన కార్టూనిస్టుగా 'పారాహుషార్' అంటూ నా డ్యూటి ఎలా
చేస్తున్నానో మీకు చెప్పాలనే ఈ ప్రయత్నమంతా. దీనికి సహకరించిన మిత్రులందరికీ నా ధన్యవాదాలు.

**-శేఖర్**






...కార్టూన్లు దృశ్యరూప సాహిత్యం.

ఫిర్యాదు కళ. రేఖా రూపం ధరించిన

భాష, అంతర్జాతీయ భాష...

-ఎర్నెస్ట్ గ్రాంబిచ్



I think a Cartoonist is a combination of many things.He is a Clown, a Philosopher and a permanent watch dog of society.

Best wishes to my friend 'shekar'

**Indira Sharma**

**SYNGENTA CO.New Delhi**

ఈ కార్టూన్ల పుస్తకం మీ చేతిలో ఉండటానికి కారకులు ఈ గౌరవనీయ

**కార్టూన్ ఇష్టులు...** అందరికీ నా కృతజ్ఞతలు!



**కె.వి.రమణాచారి** ఐ.ఏ.యస్
కమిషనర్,
దేవాదాయ శాఖ

**వి.చక్రపాణి**
సీనియర్ బ్రాంచ్ మేనేజర్,
సిండికేట్ బ్యాంక్, సైనిక్‌పురి
బ్రాంచ్, సికిందరాబాద్




'Hindu'
**సురేంద్ర**

**ఎబికె ప్రసాద్**
ఎడిటర్
ఆంధ్రప్రభ

**తెలకపల్లి రవి**
ఎడిటర్ ప్రజాశక్తి
బుక్‌హౌస్

**సమైక్యభారతి**
**సత్యనారాయణ**




**జె.చెన్నయ్య**
పిఆర్‌వో
తెలుగు యూనివర్సిటీ

**పి.అంజయ్య**
సీనియర్ రిపోర్టర్

'భూమి'
**మృత్యుంజయ**

**కా॥ లక్ష్మయ్య**
ప్రజాశక్తి

**పొట్టి శ్రీరాములు**
**తెలుగు యూనివర్సిటీ**

**రాంబాబు**

**నాయుడు**

**చెమికల**
**రాజశేఖరరెడ్డి**

**ఉదయ్**

**వై.సురేష్**

శేఖర్



'నాలో ప్రవేశించి
నాతో బొమ్మలు గీయిస్తున్న
సామాన్యుడికి...'


global
meal
OIL
ATM





ఆయన ప్రాణరక్షణ కోసం కాదు
ఆ సెక్యూరిటి.ఆయనే స్కామూ
చేయకుండా ఆపడానికి...!





అబ్దుల్ మిసైల్ కలాం








**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=136**